నందికంటి దారెటు..?


నందికంటి శ్రీధర్

అల్వాల్: మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జోరుగా ప్రచారంలో పాల్గొంటున్న నందికంటి శ్రీధర్‌కు ఒక్కసారిగా మైనంపల్లి రూపంలో షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న నందికంటి శ్రీధర్ ఏళ్లుగా ప్రజలకు ఎంతో దగ్గరయ్యారు. ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాల్పంచుకుంటున్నారు. మల్కాజిగిరి కాంగ్రెస్ టికెట్ తనకే అంటూ కొద్దికాలంగా జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. బస్తీలు తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఆయన కుమారుడితో పాటు తనకు సిట్టింగ్ స్థానం కావాలని ప్రతిపాదనలు చేశారు. దీంతో టికెట్టు ఆయనకే వస్తుందన్న ప్రచారం ఊపందుకుంది. ఈ తరుణంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న నందికంటి శ్రీధర్ పరిస్థితి ఎటో..? అని పార్టీలో చర్చ జరుగుతోంది.

కష్టకాలంలో అందరూ పార్టీ వీడినా..

పార్టీ కష్టకాలంలో నాయకులు అందరూ పార్టీ వీడినా కాంగ్రెస్‌లోనే ఉంటూ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఎన్నికల సమయంలో ఇతర పార్టీ నాయకుల చేరికతో శ్రీధర్‌కు టికెట్ రాకపోవచ్చనే ప్రచారం ఆయనను కలవర పెడుతోంది. ఈ క్రమంలో ఇతర పార్టీల నేతలు సైతం ఆయనను సంప్రదిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అధికార పార్టీ బీఆర్‌ఎస్‌తో పాటు బీజేపీ సైతం శ్రీధర్‌ను ఆహ్వానిస్తున్నట్లు తెలిసింది. నియోజకవర్గంలో పట్టున్న బీసీ నాయకుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు ఉన్న నందికంటి శ్రీధర్ చేరికతో ఆయా పార్టీలకు మరింత బలం చేకూరుతుందని నమ్ముతున్నారు. దివంగత నేత పి.జనార్దన్‌రెడ్డి శిష్యుడిగా పేరున్న శ్రీధర్ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌తో ఉన్న అనుబంధాన్ని వీడి ఇతర పార్టీలోకి వెళ్తే ఎలా ఉంటుందనేది ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. పార్టీ పటిష్టత కోసం పనిచేసిన నాయకుడిని విస్మరిస్తే సహించడం సరికాదని ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాల్సిందేనని ఆయన అనుచరులు ఒత్తిడి తెస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో తాడోపేడో తేల్చుకుని, ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు సన్నిహిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

పేరుకే బీసీల ప్రాధాన్యత..

జనాభాలో అధికశాతం ఉన్న వెనుకబడిన తరగతుల వర్గాలకు రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం కరువవుతోందని పలువురు వాపోతున్నారు. కేవలం పార్టీ పదవుల్లో అవకాశం కల్పించి చివరకు సర్వే, డబ్బులు ఖర్చుపెట్టడం వంటి సాకులతో అగ్రవర్ణాలకే అవకాశాలను అన్ని పార్టీలు కల్పిస్తున్నాయని బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ట్రాఫిక్ జామ్ లేకుండా హాయిగా..

- ఉప్పల్ మూసీపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్


ఉప్పల్ మూసీపై నాలుగు లేన్ల వంతెన నిర్మాణానికి శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్, మేయర్ గద్వాల విజయలక్ష్మీ, కమిషనర్ రోనాల్డ్ రోస్ తదితరులు

ఉప్పల్: నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఉప్పల్ భగాయత్ లే అవుట్ నుంచి మూసీ నదిపై నిర్మించే వంతెనకు సోమవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, మహానగర కమిషనర్ రోనాల్డ్ రోస్, ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ఉప్పల్ రోడ్డుపై ట్రాఫిక్ భారం తగ్గుముఖం పడుతుంది. దీంతో పాటు పతుల్లగూడ నుంచి ఉప్పల్ భగాయత్ 100 ఫీట్ల రోడ్డు ద్వారా వరంగల్ జాతీయ రహదారికి అనుసంధానం చేసే విధంగా మరో వంతెనకు కూడా మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ రెండు వంతెనలు పూర్తయితే హయత్‌నగర్, రామోజీ ఫిలింసిటీ నుంచి వరంగల్ వెళ్లే వారు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నిమిషాల్లోనే వరంగల్ హైవేకు చేరుకొనే అవకాశం కలుగుతుంది. కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకటరెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, శాంతి సాయి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మేకల మధుసూదన్‌రెడ్డి, ఆకుల మహేందర్, హెచ్‌ఎండీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే గైర్హాజరుపై చర్చ

రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.139 కోట్ల భారీ అంచనా వ్యయంతో మూసీ నదిపై నిర్మిస్తున్న వంతెనలను శంకుస్థాపన కార్యక్రమం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరు కాకపోవడంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే దుమ్మా కొట్టడంపై పార్టీ శ్రేణుల్లో నిరాశ కనిపించింది. ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి భారీగా జన సమీకరణ చేయడం, కార్యకర్తలు, నాయకులను పెద్ద ఎత్తున సమీకరించడం, దారికి ఇరువైపులా లక్ష్మారెడ్డి అనుచరులు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మంత్రి కేటీఆర్ మాట్లాడి జోష్ నింపుతాడేమో అని ఆశపడ్డ నాయకులు, కార్యకర్తలకు మంత్రి అలా వచ్చి ఇలా వెళ్లిపోవడంపై నిరాశ చెందారు.

క్లుప్తంగా...

నాచారం ఈఎస్‌ఐలో ఫార్మసిస్ట్ డే



మల్లాపూర్: నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే వేడుకలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు విక్టోరియా, కార్యదర్శి వేణుకుమార్, రాంరెడ్డి, భాగ్య, కుమార్, ఫార్మసిస్ట్ గౌసియా, రేణుక, సుధా, లక్ష్మీ, స్వాతి, బ్లేస్, రమేష్, శ్రీనివాస్ రావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి


దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

మల్లాపూర్: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం బీజేపీ నాచారం డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాష్ ఆధ్వర్యంలో నాచారంలో ఘనంగా నిర్వహించారు. దీన్‌దయాళ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పల్ మహిళా కన్వీనర్ అనితారెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి, రవికాంత్, దళిత మోర్చా అధ్యక్షులు గోపి, వెంకటేశ్వర్లు, శ్రీలత, మధు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి


మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

ఉప్పల్: ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద రోడ్డు దాటేందుకు విద్యార్థులు, వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ పురపాలక శాఖమంత్రి కేటీఆర్‌కు చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని అందుకున్న మంత్రి స్పందిస్తూ అక్కడే ఉన్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు అందించి పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.

అల్వాల్ సీఐగా ఆనంద్ కిషోర్


అల్వాల్ సీఐగా బాధ్యతలు చేపడుతున్న ఆనంద్‌కిషోర్

అల్వాల్: అల్వాల్ ఇన్‌స్పెక్టర్‌గా వి.ఆనంద్‌కిషోర్ బాధ్యతలు చేపట్టారు. సీసీఎస్ సివిల్ విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఆనంద్ కిషోర్‌ను అల్వాల్‌కు బదిలీ చేస్తూ సైబరాబాద్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అల్వాల్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న జే.ఉపేందర్‌రావు స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. నియోజకవర్గంలో చోటు చేసుకున్న రాజకీయ మార్పులే అధికారుల బదిలీకి కారణం కావొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

బీసీ మహిళకు అవకాశం కల్పించండి



అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్‌ఎస్ టికెట్‌లో బీసీ మహిళకు అవకాశం కల్పించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల శ్రీనివాస్‌గౌడ్, జ్యోతిగౌడ్ కోరారు. సోమవారం హోంమంత్రి మహమూద్‌అలీ, మంత్రి హరీష్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. బీసీ మహిళకు అవకాశం కల్పిస్తే రాజకీయ సమీకరణలు మారుతాయన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న తమకు అవకాశం కల్పించాలని కోరారు.

మిర్జాల్‌గూడలో ముంపు సమస్యకు త్వరలో పరిష్కారం


ముంపు సమస్యను వివరిస్తున్న బీఆర్‌ఎస్ నేత మేకల రాముయాదవ్

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని మిర్జాల్‌గూడ కాలనీలో ముంపు సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు, బీజేపీ నాయకులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా మిర్జాల్‌గూడలో వర్షం వచ్చిన ప్రతిసారి మిర్జాల్‌గూడ, చిన్మయిమార్గ్, వెంకటాద్రినగర్, రాజనగర్, రాజా శ్రీనివాస్‌నగర్ కాలనీలు నీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అధికారులతో మాట్లాడి ఘటన స్థలానికి చేరుకున్నారు. సమస్య తీవ్రతను తెలుసుకున్నారు. ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య ప్రణాళికలు సిద్ధం చేశారు. త్వరలో శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేత మేకల రాముయాదవ్, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, స్థానిక నాయకులు వీవీ సత్యనారాయణ, జంగాల శ్రీరామ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాలలో రక్తదాన శిబిరం



ఉప్పల్: నేషనల్ సర్వీస్ స్కీమ్ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాలలో యూత్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం.భీమ్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ సేకరించిన రక్తాన్ని పేద కేన్సర్ రోగులకు ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అరుణ్ ప్రకాశ్, వైస్ ప్రిన్సిపల్ జయంతిరెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న పూర్వ విద్యార్థులు, అతిథులు

కుషాయిగూడ: అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్(ఏఈసీఎస్) పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందడిగా సాగింది. స్కూల్ ఆవరణలో సోమవారం జరిగిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ 320పి గవర్నర్ కట్టంగూర్ హరీష్‌రెడ్డి, లయన్ మండా సురేష్‌కుమార్ పూల మొక్కలను నాటి వారిని అభినందించారు. అనంతరం గురువును సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ రూమి, మాకవరం శ్రీదేవి, రమాదేవి, లక్ష్మీమూర్తి, భాస్కర్‌గౌడ్, విజయ్, డేవిడ్‌రాజు, దేవకృష్ణ, హరిశ్రీ, గోపిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్లొచ్చే సరికి ఇల్లుగుల్ల

ఘట్‌కేసర్: ఊరెళ్లొచ్చే సరికి గుర్తు తెలియని దుండగులు ఇల్లుగుల్ల చేసిన ఘటన ఘట్‌కేసర్ పీఎస్‌లో పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. డీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణంలోని బాలాజీనగర్‌లో నివాసముంటున్న మహమ్మద్ అలీ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి బాలానగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి సోమవారం ఉదయం తిరిగి రాగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువాలో దాచుకున్న 7 గ్రాముల బంగారం, రూ. 30 వేలు నగదు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారని గుర్తించి పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తల్లీ బిడ్డల సంరక్షణే లక్ష్యం

మల్లాపూర్: తల్లీ బిడ్డల సంరక్షణే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని అల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీఓ అధికారిణి స్వాతి అన్నారు. సోమవారం నాచారం ఎర్రకుంట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం సంబరాలను నిర్వహించారు. అనంతరం పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారిణి స్వాతి మట్లాడుతూ తల్లులు, గర్భిణులు, పిల్లలకు ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పార్వతి, హెల్త్ అధికారిణి కరుణశ్రీ, ఏఎన్‌ఎం సుజాత, బస్తీ దవాఖానా డాక్టర్ అనురాధ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, స్థానిక నేతలు నర్సింగ్‌రావు, నాగేశ్వర్‌రావు మహిళా సాధికరత బృందం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

రామంతాపూర్: కామాక్షిపురం కమ్యూనిటీ హాల్‌లో సోమవారం గర్భిణులకు నిర్వహించిన సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలకు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మంజులావాణి, చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గర్భిణులు, చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు. కార్యక్రమంలో వెంకటరమణ, సరిత, వెంకట్‌రెడ్డి, అరుంధతి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


సామూహిక సీమంతంలో గర్భిణులు


చిన్నారులకు అన్నప్రాసన

అలరించిన శ్రీనివాస కల్యాణ నృత్యరూపకం



ఉప్పల్: ఉప్పల్ అపురూప జగపతి హైట్స్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులో భాగంగా శ్రీనివాస కల్యాణ వైభోగం అనే నృత్యరూపకాన్ని కళాకారులు అద్భుతంగా ప్రదర్శించి మెప్పించారు. సుమారు గంట పాటు నిర్వహించిన నృత్య రూపకం అలరించింది.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని

బోడుప్పల్: అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బోడుప్పల్‌కు చెందిన డి. మధుసూదన్‌కు రూ.44.500 వేలు, కావ్యకు రూ.25 వేలు, లావణ్యకు రూ.60 వేలు మంజూరు కాగా సోమవారం మంత్రి చేతులమీదగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్, నాయకులు పడతం లోకేష్, కామగల్ల నర్సింహ, పోతుల మల్లేష్, సామల జయేందర్‌రెడ్డి, రాంచందర్, నరహరి పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు పదవులు


కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని కేసీఆర్‌నగర్‌లో సోమవారం కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో పలువురు ఇతర పార్టీల నేతలు మహ్మద్ రజాక్, షరీఫుద్దీన్, మహ్మద్ అబిద్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవుల్లో నియామకానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపించే విధంగా కృషి చేయాలని సూచించారు. హబ్సిగూడ, రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ ముదిరాజ్, సంజయ్ జైన్, నాయకులు సంతోష్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

పుస్తకం.. ఓ మంచి నేస్తం


రచయిత డాయల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ప్రిన్సిపాల్ స్రబంతి బసు

మల్లాపూర్: జీవిత ప్రయాణంలో రచయితల పుస్తకాలు ప్రియనేస్తాలని, ప్రతి ఒక్కరూ చదవడం అలవర్చుకోవాలని రచయిత క్రిస్టఫర్ సి.డాయల్ సూచించారు. మల్లాపూర్ జాన్సన్ గ్రామర్ స్కూల్‌లో సోమవారం రచయితల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా రచయిత క్రిస్టఫర్ సి.డాయల్ హాజరయ్యారు. పలు చారిత్రాత్మక కట్టడాలపై పలు రచనలు చేశానన్నారు. పురాతన కట్టడాలు, పురాణాలు, వర్తమాన అంశాలపై విద్యార్థులకు పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. చారిత్రక కట్టడాలు, స్థలాలపై ప్రముఖ రచయితలు రాసిన పుస్తకాల ద్వారా విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ స్రబంతి బసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మల్లాపూర్ శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శోభాయాత్రలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి


పీర్జాదిగూడలో ఆర్‌కే స్క్వేర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఐ సైదులు, మక్బూల్ జానీ


సీఫెల్ కాలనీ అసోషియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి నిమజ్జనం


సఫిల్‌గూడ నిమజ్జన ఘాట్ వద్ద..


కుటుంబ సమేతంగా..


సంజయ్‌నగర్‌లో వినాయక మండపం వద్ద భక్తులు


సూర్యనగర్‌లో సౌత్ కుసుగుండ్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో..


మల్లికార్జుననగర్ ఫ్రెండ్స్ అసోషియేషన్ గ్రౌండ్స్‌లో..


హిల్‌టాప్ కాలనీలో మర్రి రాజశేఖర్‌రెడ్డి


బోడుప్పల్‌లోని 21వ డివిజన్ ఈస్ట్ బాలాజీహిల్స్‌లో అన్నదానంలో...


భరత్‌నగర్‌లో అన్నదానంలో మౌలాలి కార్పొరేటర్ సునీత



పీర్జాదిగూడలోని కళాజయ అపార్ట్‌మెంట్‌లో వినాయక ఉత్సవాల్లో భక్తులు